# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## వాక్యము- ఆత్మ -రూపము (Word-Spirit-Form (part-1)

జాయిసీ మోరిస్ By Joyce Morris 22/10/2006

ఈ రోజు చెప్పబోయే వాక్యము మనందరికి గొప్ప విశదీకరణతో కూడుకున్నటువంటిది.

ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరి జీవితంలోను చోటుచేసుకునే కొన్ని ఫలితాల కొరకు వారు ఎదురు చూచుట లేదు. ఏ ఒక్కరూ కూడా వారి జీవితాలలో ఏ అవసరత లేదు అన్నట్టుగా ఉన్నారు.

ఆ ఫలితాలు మీరు ఎలా పొందుకోవలెనో మీకు బోధించాలని దేవుడు నన్ను కోరియున్నాడు. ఆ ఫలితాలను మీరు ఎలా పట్టుకుని ఉండాలో కూడా మీకు చూపించమని దేవుడు కోరుచున్నాడు. ఆత్మసంబంధమైన దేవుని చట్టాలను మీరు ఏ విధంగా తెలుసుకోవాలి,ఏ విధంగా అర్ధం చేసుకోవాలి అనే ప్రాముఖ్యతను కూడా మీకు బోధించాలని దేవుడు కోరుచున్నాడు.

మన జీవితంలో మన ప్రతి అవసరతను తీర్చుటకొరకు వస్తువులను సమకూర్చి ఉంచాడు. ఈ రోజు ఆయన నీతో యేమి చెప్పుచున్నాడో నీవు వినవలసిన అవసరత ఉంది. నేను ఈ విషయాన్ని బోధించే విషయంలో చాలా నెమ్మదిగా ముందుకు వెళతాను ఎందుకంటె నేను కూడా దీనిని పొందుకోవాలని కోరుచున్నాను. "నేను ఇదివరకు కొన్ని విషయాలు విన్నాను" అని మీరు చెప్పవచ్చు. కాని ఈ రోజు మీరు దీనిని వేరే విధమైన వివరణలో వినబోతున్నారు, చూడబోతున్నారు. దేవుడే ప్రారంభమై ఉన్నాడు గనుక నేను దేవునితోనే మొదలుపెడుతున్నాను. దేవుడు ఆదియు అంతమునై యున్నాడు. ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుడై యుండెను. ఇదియుగాక, ఆకాశమును భూమియు గతించును గాని దేవుని వాక్యము మాత్రమే నిలిచియుండును అని చెప్పబడుతుంది. మత్తయి సువార్త 24:35 **ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు.** ఇది నాకు కొంత విషయాన్ని తెలియ చేస్తుంది.నీ జీవితంలో నీవు ఎన్నడూ చూడని విధంగా దేవుని వాక్యానికి ఉండే ప్రాముఖ్యతను నీవు చూడబోతున్నావు. నీవు ఎన్నడూ చూడని విధంగా నీ నోటనుండి వచ్చే దేవుని వాక్యానికి ఉన్న ప్రాముఖ్యతను నీవు చూడబోతున్నావు. వాక్యము వీర్యము లాంటిదని నీవు చూస్తావు.

మాటలు వస్తువల వలె వాతావరణములోనికి వెళతాయి. నీవు మాట్లాడుచున్నప్పుడు నీ మాటలు అక్షరార్థముగా వాతావారణములోనికి వెళతాయి. అవి ఏ విధంగాను మార్చబడవు అవి రద్దు చేయబడతాయి అని నీవు అనుకొనవచ్చు. ఏది యేమైనా మాటలు వస్తువులు అనే విషయాన్ని మీకు తెలియజేయాలని ఆశిస్తున్నాను. మరొక సారి ఇదే విషయాన్ని చెప్పాలని ఆశిస్తున్నాను "మాటలు" "వస్తువులు" వంటివి. మిమ్మల్ని వాక్యంలోనికి తీసుకొని వెళ్లి వాక్యము యొక్క ప్రాముఖ్యతను రుజువు చేయుబోతున్నాను. మాటలు వస్తువులు అనే విషయాన్ని అర్ధం చేసుకోవడం చాలా అవసరమై ఉంది. కాబట్టి మీరు మాట్లాడుచున్న మాటలను తేలికగా తీసుకొనవద్దు. మీరు మాట్లాడుచున్న మాటలు ఎవరినీ యేమీ చేయలేవు, అవి రద్దు చేయబడతాయి అని మీరు ఆలోచించే ఆలోచన నిజమైనది కాదు అది అబద్దం.

క్రీస్తులో ఉన్న మనము మన జీవితాలలో చాలా సార్లు మోసపరచబ డుచున్నాము. దేవుని ధర్మశాస్త్రము యొక్క ప్రాముఖ్యత విషయంలో మోసపరచ బడుచున్నాము. మొదట మనము అర్ధం చేసుకొన వలసినది యేమనగా దేవుడు ఆయన వాక్యానికి విరుద్ధంగా యేమియు చేయడు. ఆయన యేది చేసినా ఆయన వాక్కు ప్రకారమే చేస్తాడు. మరొక విషయాన్ని కూడా అర్ధం చేసుకోవాలి అదేమనగా దేవుడు నమ్మదగినవాడు, ఆ నమ్మకత్వములోనే ఆయన యేదైనా చేయగలడు. దేవునిలో అపనమ్మిక అనేది లేదు, ఆదిలో ఆయన ఆశించిన ప్రతి దానిని కూడా ఆయన మాట ద్వారా సృష్టించాడు. ఆయన చేయాలను కున్నది అక్కడ ఉండాలంటే ఆయన మాట్లాడవలసి ఉంది. దేవుడు చేయాలను కున్నది "కలుగును గాక" అని ఆయన పలుకగానే అది అక్కడ ఉండేది. ఆయన ఆలోచించిన దానిని విశ్వాసముతో అధికారముతో మాట్లాడి యున్నాడు.

దేవునికి తెలుసు ఆయన ఎవరు అనే విషయం. కాని మనము ఎవరము అనే విషయాన్ని మనం మర్చిపోతున్నాము. దేవుని నుండి వచ్చిన ప్రతీది కూడా విశ్వాసము ద్వారా వచ్చింది మరియు ఆయన మాట్లాడుట ద్వారా ఉనికిలోనికి వచ్చింది. దేవుడు ఎటువంటి సందేహము లేకుండా విశ్వాసముతో మాటాడెను ఎందుకనగా విశ్వాసము నకు కారకుడు ఆయనే. ఆయన యేమి మాట్లాడి యున్నాడో అది ఉనికిలోనికి వచ్చేది అనే విషయాన్ని గమనించాలి. మాట్లాడుటకు సమయముంటుంది, మాట్లాడినది వస్తువుగా మారుటకు కుడా సమయం ఉంటుంది. మాట అనేది ఒక వస్తువు అని నీవు అర్ధం చేసుకున్నట్లయితే, అది ఒక వస్తువుగా ఉనికిలోనికి వస్తుంది.

కాబట్టి దేవుడు మాట్లాడే మాట ఎటువంటి దోషములేని వీర్యము వంటిదై యుండును. ఆయన పిలిచిన ప్రతిదానిని ఆయన చూశాడు. ఆయన పలికినది ఉనికిలోనికి వచ్చినది ఎందుకనగా ఆయన మాట్లాడే మాటలో ఎటువంటి సందేహము ఉండదు. రోమా 4:17 **"తాను విశ్వసించిన దేవుని యెదుట, మృతులను సజీవులుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచు వాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియై యు న్నాడు"–(ఇందును గూర్చి నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని అని వ్రాయబ డియున్నది) ఈలోకంలో మనము ఆయన వలె ఉండవలెనని** వాక్యము చెప్తుంది. దురదృష్టవశాత్తు ఆయన కోరుకున్న స్థితికి మనము చేరుకోలేక పోవుచున్నాము. దేవుడు సృష్టించిన ప్రతీది ఒక వస్తువు అనే విషయాన్ని మీరు అర్ధం చేసుకోవాలని నేను ఆశిస్తున్నాను.దేవుడు కలుగును గాక అని చెప్పిన తరువాత దానిని చూశాడు చెప్పడానికి చూడడానికి మధ్య కొంత సమయం ఉంది, ఆ సమయంలో ఆయన చెప్పిన మాట ఉనికిలోనికి వచ్చింది. ఇది సత్యము. నీవుపలికిన మాట వెంటనే రూపమును ధరించుకొనట నీవు చూడకపోవచ్చు, కాని దేవుని సమయంలో అది రూపమును ధరించుకొనును.

దేవుని వాక్యాన్ని అర్ధం చేసుకోవడానికి చిన్న ఉదాహరణను మీకు చెప్తాను ఇది చాలా ప్రాముఖ్యమైనది. యోహాను సువార్త 6:51 **"పరలోకమునుండి దిగివచ్చిన జీవాహారమును నేనే, ఎవడైనను ఈ ఆహారమును భుజించితే వాడెల్లప్పు డును జీవించును; మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవము కొరకైన నా శరీరమే అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" మీరు నా శరీరము భుజించి, నా రక్తమును త్రాగినట్లయితే మీరు ఎల్లప్పుడును జీవిస్తారు** అని ఆయన ఇక్కడ యే ఉద్దేశ్యముతో చెపియున్నాడో నేను అర్ధం చేసుకోగలిగాను. ఆయన వాక్యాన్ని కేవలం వినమని మాత్రమే ఆయన చెప్పలేదు కాని ఆయన వాక్యాన్ని భుజించాలని కూడా ఆయన చెప్పియున్నాడు. వాక్యము మన హృదయములోనికి రావలసి ఉంది. వాక్యము మన హృదయపు లోతులలో

ఇమిడిపోవాలి. దేవుని వాక్యము మరియు నీ నోటనుండి వచ్చే మాటలు రూపమును ధరించుకొనును. నీవు దీనిని అర్థం చేసుకొనకుండా చీకటి రాజ్యము అడ్డుపడును. నీ మాట రూపము ధరించుకొనుటను చూచుటకు చీకటి రాజ్యము ఇష్టపడదు. ఎందుకనగా నీవు దీనిని అర్థం చేసుకొనడం మొదలుపెట్టినట్లయితే, దేవుని విశ్వాసమును కలిగియుండుట కూడా మొదలుపెడతావు. నీవు మాట్లాడే ప్రతి మాటయొక్క ప్రాముఖ్యతను నీవు అర్థం చేసుకుంటావు. నీ మాటల యొక్క ప్రాముఖ్యతను నీవు అర్థం చేసుకున్న కారణాన్ని బట్టి నీ నాలుకయందు జీవము లేదా మరణముయొక్క అధికారమును కలిగియుంటావు. సామెతలు 18:21 **జీవమరణములు నాలుక వశము దానియందు ప్రీతివడువారు దాని ఫలము తిందురు.**

కొంత విరామము తీసుకొనే సమయానికి వెళ్లబోతున్నాము కాని ఈ సందేశాన్ని మీరు గట్టిగా పట్టుకున్నట్లయితే, మీ జీవితంలో ఫలితాలను చూస్తారు. మీ జీవితంలో మార్పు సంభవించడం మీరు చూస్తారు. దేవుడు ఆయనలో మిమ్మల్ని ఏ స్థలానికి తీసుకుని వెళ్లాలని ప్రయత్నిస్తున్నాడో ఆ స్థలానికి మీరు తీసుకుని రాబడతారు.

దేవుడు మాట్లాడిన మాట ఏవిధంగా రూపమును ధరించుకున్నదో మీకు రుజువు చేయబోతున్నాను. కొలస్సయులకు వ్రాసిన పత్రిక 1:16,17 వచనాలు చూద్దాం. **"ఏయులయునగా ఆకాశమం దున్నవియు భూమియందున్నవి యు, దృశ్యమైనవి గాని, అదృశ్య మైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వము లైనను ప్రధానులైనను అధికారము లైనను, సర్వమును ఆయునయందు సృజింపబడెను, సర్వమును ఆయునద్వారాను ఆయనను బట్టియు సృజింపబ డెను. ఆయున అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.**

కాబట్టి నీవు బయట చూస్తున్న ప్రతీది కూడా ఒక వస్తువే, అది దేవుని నోటనుండి వచ్చిన ఆయన "వాక్కు". కాబట్టి నీకు బయట నివసించే చెట్లు, పక్షులు, జంతువులు అన్నీ కూడా దేవుడు పలికితే వచ్చినవే. పక్షులు, పువ్వులు, చెట్లు, జంతువులు అన్నీ కూడా ఆయన మొదటి కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా సృష్టించబడినవి. భూమికి పునాది వేయబడక మునుపే యేసుక్రీస్తు తండ్రియైన దేవునితో కూడా ఉన్నవాడు. పైన ఆకాశమందేగాని, క్రింద భూమియందేగాని సమస్తమును కూడా ఆయునద్వారా కలిగినవే. దృశ్య ప్రపంచంలోను మరియు అదృశ్య ప్రపంచంలోను ఉన్న సమస్తమును కూడా ఆయనే సృష్టించెను. రాజ్యాలనేమి, సింహాసనాలేమి, అధికారాలనేమి అన్నిటిని ఆయనే సృష్టించెను. ప్రజల ద్వారా ఆయన ఇంకనూ సృష్టిస్తూనే ఉన్నాడు. ఆయున సృష్టించడం ఆపలేదు. నిన్ను ఆయన వాక్కుగా నీ తల్లి గర్భములోనికి పంపించాడు, కాబట్టి నీవు ఆయున వాక్కువై యున్నావు. ఆదిలో ఏవిధంగా అయితే దేవుడు ఆయన వాక్కు ద్వారా ఈ సృష్టిని చేశాడో అదే విధంగా ఆయన వాక్కును నీ తల్లి దండ్రుల మధ్యకు పంపి నిన్ను సృష్టించాడు. ఆదికాండము 2:4 **దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యా కాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తి క్రమము ఇదే.** సమస్త రాజ్యములు మరియు వస్తువులు ఆయనచేత మరియు ఆయన కొరకు సృజించబడ్డాయి. ఈ లోకములో సృజించబడిన సమస్తమైన వాటికంటె ముందున్నవాడు ఆయన. మృతులలో నుండి మొదట లేచినవాడు, మరియు సంఘానికి శిరస్సు అయినవాడు ఆయునే. శ్రేష్టులలో మొదటివాడు ఆయునే. కాబట్టి భూమియు ఆకాశమును గతించును గాని ఆయన సృష్టించిన ప్రతి వస్తువు, ప్రతి మనుష్యుడు ఆయన వాక్కుగా మారును. ఎప్పుడైతే ప్రతి వస్తువు, ప్రతి మనుష్యుడు ఆయున వాక్కుగా మారునో, అది తిరిగి ఆయునగా మారును. దేవుడు దహించు అగ్నియై

యయుండి ఆయన రాజ్యానికి ఆటంకముగా ఉన్న విషయాలను దహించుట కొనసాగించును. అందుచేతనే ఈ సమయంలో ప్రజలు ఒత్తిడికి గరి అవుతున్నారు. ఈ కారణాన్ని బట్టి ఈ సయమంలో ప్రజలు అగ్నిలో ఉంచబడుతున్నారు. ఆయన పరిపూర్ణమైన అభిషేకాన్ని, పరిపూర్ణమైన అధికారాన్ని ఇవ్వబోతున్నాడు. హెబ్రీ 2:14 **కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారవే మరణము యొుక్క బలముగల వానిని, అనగా అవవాదిని మరణముద్వారా నశింపజే యుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను.**

నీవు నేను కలిగియున్న శరీరాన్నే ఆయనకూడా తీసుకున్నాడు. 12 సంవత్సరాలనుండి 30 సంవత్సరాల మధ్యలో ఆయన జీవితంలో యేమి జరిగిందో వ్రాయబడలేదు గాని, ఆయన ఎదిగి విశ్వాసంలో పరిపక్వతలోనికి వచ్చాడు. దేవుడే ఆయనకు బోధించాడు. మాటలలో ఉన్న శక్తిని ఆయన అర్ధం చేసుకున్నాడు మరియు ఆయన స్వంత మాటలు కాక దేవుడు యేమి మాట్లాడమని చెప్పియున్నాడో దానినే ఆయన మాట్లాడుట నేర్చుకొనియున్నాడు. యోహాను 12:49 **యేలయనగా నా అంతట నేనే మాటలాడలేదు; నేను ఏమనవలెనో యేమి మాట్లాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నా కాజ్ఞ యిచ్చియున్నాడు.** గొప్ప అభిషేకము కుమ్మరించబడబోతున్నదని నేను చూస్తున్నాను. అది యేసుక్రీస్తు కలిగినటువంటి అభిషేకము, అధికారము. ఎవరైతే వెల చెల్లించడానికి ఇష్టపడతారో వారు దీనిని చూస్తారు. ఏ శరీర సంబంధికి కూడా ఆయన ఈ అధికారాన్ని, అభిషేకాన్ని ఇవ్వడు. దాని అర్ధం యేమనగా నీలో ఉన్న శరీర ఆశలు చనిపోవాలి ఎందుకనగా శరీర ఆశలు చొప్పున నడిచేవారికి ఆయన ఈ అభిషేకాన్ని ఇవ్వడు. క్రీస్తుతో మన నడకను మొదలు పెట్టవలసి ఉంది. యోహాను 1:1,2 **ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. యోహాను 1:3 కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.**

ఇది చాలా ఆశక్తికరంగా ఉంది, యేసే ఈ లోకంలోని ప్రతిదానిని సృష్టించాడు మరియు ఆయన ఈలోకంలోనికి వచ్చినప్పుడు ఆయన యెదిగిన తరువాత పరిచర్యకు వెళ్లినట్లు వాక్యంలో చూస్తాము. ఆయన చుట్టూ ఉన్న ప్రజలను ఆయనే సృష్టించాడు, కాని వారు ఆయనను ఎరుగలేదు. <u>**వారు ఆయనను ఎరుగలేదు.**</u> ఆయన సృష్టించిన ఈ ప్రజలు ఈయన ఎవరు అని ప్రశ్నించినప్పుడు ఆయన యేమనుకున్నాడో అని నేను ఆశ్చర్యపడుతూ ఉంటాను. ఆయన ఎవరిని అని చెప్పాడో ఆ మాటలు వాళ్లు నమ్మలేదు మరియు ఆయనను మేకులతో సిలువకు కొట్టారు. తండ్రీ వారు యేమి చేస్తున్నారో వారికి తెలియదు వారిని క్షమించు అని ప్రభువు చెప్పాడు. మనిషియొుక్క మనస్సులో ఉన్న అజ్ఞామును ఆయన అర్ధం చేసుకున్నాడు. మనుష్యులు వారి హృదయ కాఠిన్యతను బట్టి విశ్వాసములో నడువలేరు అని ఆయన అర్ధం చేసుకున్నాడు.

యేసుక్రీస్తు ఆయన శిష్యులతో ఉన్నప్పుడు వారు రొట్టెను విరిచారు, ఆయన అద్భుతాలను చేశాడు. రొట్టెను విరచి అందరికి పంచమని ఆయన శిష్యులకు చెప్పాడు. ఆయన యేమి చేసియున్నాడు? దేవుడు వృద్ధి చేసేవాడు అని చూపించడానికి ఆయన ప్రయత్నించాడు. ఆయన నమ్మదగిన దేవుడు; నీ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి లేదా యేమైయున్నప్పటికి ఆయన నీ అవసరతలన్నిటిని తీర్చేవాడు. ఆయన చేతిలో ఉన్న గంపలో ప్రజలందరికి సరిపోయే ఆహారం లేదా రొట్టెలు లేవు. ఆయన విశ్వాసము ద్వారా సృష్టించాడు

మరియు ఆయన మాట్లాడినప్పుడు అవి ఉనికిలోనికి వచ్చినవి. శిష్యులు ఆయన మాటను నమ్మి వాటిని పంచడం మొదలు పెట్టినప్పుడు అవి అనేకమైన రొట్టెలుగా వృద్ధి అవడం మొదలుపెట్టాయి. మత్తయి సువార్త 14:19-20 **వచ్చికమీద కూర్చుండుడని జనులకు ఆజ్ఞాపించి, ఆ అయిదు రొట్టెలను రెండు చేపలను పట్టుకొని ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి ఆ రొట్టెలు విరిచి శిష్యులకిచ్చెను, శిష్యులు జనులకు వడ్డించిరి. వారందరు తిని తృప్తిపొందిన తరువాత మిగిలిన ముక్కలు పండ్రెండు గంపల నిండ ఎత్తిరి.** దేవుని వాక్కు ఆవిధంగా పనిచేయును. దేవుడు నీకు ఏదో కొంత ఇచ్చినపుడు అది చిన్నదిగా ఉండవచ్చు, ఆయన నీకు ఇచ్చిన దానిని తీసుకుని దానిని ఇవ్వడం మొదలుపెట్టినప్పుడు అది వృద్ధి చెందుతుంది. నీవు ఇస్తున్నప్పుడు అది మరల మరల వృద్ధి చెందుతుంది ఎందుకనగా నీవు యేమి విత్తుతావో దానినే కోస్తావు. ఆయన ఆ చేపను తీసుకుని ఆశీర్వదించినప్పుడు( ఆయన మాట్లాడినప్పుడు) అవి వృద్ధి చెంది అందరికి సరిపోగా మిగిలిపోయెను. ఆ అద్భుతం జరిగిన తరువాత ఆయన యేమి చేసెను? మత్తయి 14:22 **వెంటనే ఆ జనసమూహములను తాను పంపివేయునంతలో తన శిష్యులు దోనె యెక్కి తనకంటె ముందుగా అద్దరికి వెళ్లవలెనని ఆయన వారిని బలవంతము చేసెను.**

నీ జీవితంలో దేవుడు ఆ విధంగానే చేస్తాడు. నీ జీవితంలో దేవుడు అద్భుతాన్ని చేస్తాడు. ఆయన నీ యెడల శ్రద్ధ కలిగియున్నాడు అనే విషయాన్ని నీకు తెలియచేస్తాడు. నీ జీవితంలో ఆయన చేసిన విషయాలన్నిటిని నీవు చూస్తావు. అయితే అకస్మాత్తుగా నీ జీవితంలో తుఫాను వచ్చును. ఎందుకు ఈ తుఫాను వస్తుంది? నీవు ఆయనను ఏ విధంగా నమ్ముతున్నావో చూడటానికి ఈ తుఫాను వస్తుంది. దృశ్యమైన దానిని బట్టి కాక అదృశ్యమైన దానిని బట్టి అనగా విశ్వాసమును బట్టి నడవడానికి అవసరమైన తర్ఫీదును నీకు ఇవ్వడానికి దేవుడు ప్రయత్నిస్తున్నాడు. నీ పంచేంద్రియాలను బట్టి లేక నీ అనుభూతులను బట్టి కాక ఆయన వాక్యము యేమి చెప్పుచున్నదో దానిని బట్టి నడచుటకు ఆయన నీకు తర్ఫీదు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాడు.

శిష్యులు దోనెలో ఉండి భూతమని భయపడ్డారు. నీవు ఆయనను నమ్మనపుడు అది ఆయనకు దు:ఖాన్ని కలిగిస్తుందని నీకు తెలుసా? ఆయన నీకు చెప్పిన దానిని నీవు నమ్మకుండా ఉన్నట్లయితే ఆయన దు:ఖిస్తాడు. ఆయన దు:ఖించి, తఫానుతో మాట్లాడెను. ఇక్కడ ఆశక్తికరమైన విషయము యేమనగా ఆయన యేమి మాట్లాడేవాడో అది జరిగేది. ఆయన జ్వరముతో మాట్లాడినప్పుడు అది విడిచి వెళ్ళిపోయేది. శిష్యులను గురించి ఆయన దు:ఖించాడు ఎందుకనగా ఆయన వారిని గూర్చి యేమన్నాడో మీకు తెలుసు. " మీ హృదయములు కఠినపరచబడ్డాయి" ఆయన యేమి చెప్పియున్నాడో దానిని నమ్మని ప్రతిసారి మీ హృదయాలు కఠినపరచబడతాయి. అపనమ్మిక అనేది హృదయాలను కఠిన పరచును. నేను చేసిన అద్భుతాలను మీరు గుర్తుంచుకోని కారణంగా మీ హృదయాలు కఠినపరచబడుతున్నాయి.

మేరీని గురించి చాలా సార్లు పరిచర్యచేయడం జరిగింది. మన మనస్సు మేరీలాంటిది అని అర్థం చేసుకోవాలి. యేసుక్రీస్తు శిష్యులకున్న స్వభావాలు మనకు కూడా ఉన్నాయి. మనము తోమా కలిగిఉన్న అనుమానాన్ని కలిగియున్నాము. కొన్ని సార్లు పేతురు విశ్వాసమునుండి తొలగిపోయినట్లుగా మనము కూడా అలాంటి స్వభావాన్ని కలిగియున్నాము. కొన్ని సార్లు కోపపడతాము, పిచ్చివాళ్లలా ప్రవర్తిస్తాము, దేవుని విధానములో కాక మనకు తోచిన విధానములో ముందుకు వెళ్లడానికి ప్రయత్నిస్తాము. ఇక్కడ మేరీ అనగా మనస్సును గురించి మరియు స్త్రీని గురించి మాట్లాడుతుంది. నీలో భాగమై యున్న ఈ మనస్సు స్త్రీ లాంటిది. నీ

మనస్సు దేవునికి అవసరమై యుంది, అది స్త్రీ వంటిది. నీ మనస్సులో ఉన్న ఉద్రేకాలు, అనుభూతులు, కోరికలు, యిష్టాలు అన్నీ ఆయనకు అవసరము. దేవుడు ఆయన దూతను మేరీ దగ్గరకు పంపించాడు. దేవుని వాక్యము వీర్యము వంటిదనే విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలని నేను కోరుచున్నాను. ఈ వీర్యము మొలకెత్తడం కొరకు ఒక సంబంధము అవసరమై ఉంది. చాలా కాలం క్రితం నేను దేవుని అడిగాను, ఎందుకు చాలా మంది అబార్షన్ చేయిస్తున్నారు? ఎందుకు పిల్లలు అంగవిహీనంగా పుడుతున్నారు? సంవత్సరం వెంబడి సంవత్సరం ఎందుకు ఇవి మరల మరలా జరుగుచున్నాయి? ఆయన ఈ విధంగా జవాబిచ్చాడు, చాలా కాలంగా నా వాక్యము పరిపూర్ణం కాకుండా విశ్చిన్నం అవుతుంది. ఇదే దానికి గుర్తు. దేవుడు ఆత్మ సంబంధంగా మాట్లాడుచున్నాడు, కాని ఇది సహజంగా కూడా జరుగుతుండడం నీవు చూస్తావు. మానవ జాతికి సంబంధించిన ప్రతి ఒక్కరిలోను పునరుత్పత్తి జరుగుట కొరకు ఈ స్త్రీ అవసరమై ఉంది. ప్రతి ఒక్కరు స్త్రీని కలిగియున్నారు, స్త్రీ అనగా మనస్సు. నీ మనస్సును దేవుడే సృష్టించాడు అందుకే ఆయన అన్నాడు, "మన పోలిక చొప్పున మన స్వరూపమందు నరులను చేయుదము". ఆయన నీలోను నాలోను ఉన్న మనస్సు ద్వారా పునరుత్పత్తి కావడం కోసం ఆయన మనలను సృష్టించాడు. దేవుని వాక్యాన్ని వినడం ద్వారా మన మనస్సు తిరిగి జన్మించాలి. నీవు వాక్యాన్ని విన్నప్పుడు, దానిని ఒప్పుకొనుటను బట్టి క్రీస్తులో రక్షణ పొందుతావు. రోమా 10:9-10 **అదేమనగా- యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. యేలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.**

దీనిని మీరు ఇదివరకే వినియుండవచ్చును, అయినప్పటికి దీనిని మీకు విశదీకరించి చెప్పాలని ఆశిస్తున్నాను. గాబ్రియేలు దూత వచ్చాడు, ఆరవ నెలలో గలిలయలోని నజరేతుకు గాబ్రియేలు దూత దేవుని చేత పంపించబడ్డాడు. అది ఆరవ నెల అని గమనించండి, ఆరు అను మాటను మరల చూస్తున్నాము. దావీదు వంశస్థుడైన యోసేపు అను పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక . ఈ కన్యక పేరు మరియ. వారికి వివాహము కాలేదు, ప్రధానము మాత్రమే జరిగినది.

లూకా1:28 **ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి-దయాప్రాప్తురాలా నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను.** దేవుడు నీ యెద్దకు, నా యెద్దకు ఇదే విధానములో వచ్చి, నీవు దేవుని వలన కృపపొందితివి , నేను యేమైయున్నానో ఆ మహిమలోనికి నీవు రావాలి అని ఆయన పిలుచుచున్నాడు. దూత మరియతో భయపడకుము అని చెప్పాడు. దూత మాట్లాడుచున్నప్పుడు ఆమె బహుగా తొందరపడెను అని వాక్యము చెప్తుంది. గమనించండి, మరియు దూతను చూచి తొందరపడలేదు. దూత అనగా వార్తాహారుడు కాబట్టి ఆయనను సంతోషపరచే విషయంలో జాగ్రత్త కలిగియుండండి. వార్తాహారుడు అనగా దేవుని వాక్యాన్ని బోధించే బోధకుడు. దృశ్య మరియు అదృశ్య ప్రపంచంలో కూడా నీవు దూతలను కలిగియున్నావు.దేవుని దూత అనగా దేవునిచేత అభిషేకించబడి, దేవుని మాటలను ప్రజలకు అందించేవాడు. నీ యెడల దేవునికున్న ఆశక్తి యేమనగా ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నీ ద్వారా ప్రతిబింబించాలి. ఆయన ప్రజలలో ఆయన పరిపూర్ణత, ఆయన మహిమ కనబడాలి. ప్రభువు మీ యెడల దయచూపువాడై యున్నాడు. మీరు కృపనొందిన ప్రజలు. మరియ దూత చెప్పిన మాటలను బట్టి తొందరపడింది. దేవుడు మార్చడానికి ఇష్టపడుతున్నాడు అని మీరు విన్నప్పుడు మీ మనసులు కలవర పడతాయి. మార్పు చెందుటకు మన మనస్సు ఇష్టపడదు. నేను ఈ లోక

సంబంధంగా చనిపోవడానికి ఇష్టపడను, మార్పు చెందడానికి ఇష్టపడను, నా యిష్టము వచ్చినట్లు నేను చేస్తాను అని మన మనస్సు చెప్పును. స్వంత యిష్టాన్ని అనుసరించి చేయడం వలన ఎన్ని ఇబ్బందులను ఎదుర్కున్నారో అనే విషయం మీలో ఎంతమందికి తెలుసు.

మరియ దూత మాట్లాడిన విషయమును గురించి ఆలోచించడం మొదలు పెట్టింది. మనము దేవుని వాక్యాన్ని విన్నప్పుడు ఏ విధంగా ఆలోచిస్తామో ఆమె కూడా ఆ విధంగానే చేసింది. మొదట మనము భయపడతాము అనేది సత్యము. అందుకే దూత "భయపడకుము" అని చెప్పాడు. దేవుడు యేమి చెప్పియున్నాడో అది చేయడం కొరకు నీ మనస్సు భయపడును. అందుకే ఆయన చెప్తున్నాడు, నీ ప్రాణమును పోగొట్టుకొనుటకు నీవు సిద్ధపడిన ట్లయితే, దానిని నీవు తిరిగి పొందుకొందువు. నీ ప్రాణమును కాపాడుకొనుటకు నీవు సిద్ధపడిన ట్లయితే దానిని పోగొట్టుకొందువు. మార్కు 8:34-38 **అంతట ఆయన తన శిష్యులను జనసమూహమును తన యొద్దకు పిలిచి-నన్ను వెంబడింప గోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువయె త్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తమును సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని రక్షించు కొనును. ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజ నము? మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలుగును? వ్యభిచారమును పాపమును చేయు ఈ తరమువారిలో నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడు వాడెవడో, వానిని గూర్చి మనుష్య కుమారుడు తన తండ్రి మహిమగలవాడై పరిశుద్ధ దూతలతో కూడ వచ్చునప్పుడు సిగ్గుపడునని చెప్పెను.** చూడండి, దేవుడు ఒక దానిని మనయొద్దనుండి తీసివేయడానికి ఇష్టపడుతున్నాడు అంటే దానికంటె శ్రేష్టమైన దానిని ఆయన మనకివ్వాలని ఆయన ఆశిస్తున్నాడు. భూమియు దాని సంపూర్ణతయు దేవునివై యున్నప్పుడు, ఎందుకు మనము చెమటూర్చి పనిచేయాలి మరియు ఎందుకు ఇతరుల దృష్టిలో గొప్పవారుగా అనిపిం చుకోవడానికి ప్రయత్నించాలి. దేవునికి సంబందించిన ప్రతీది నీకు సంబందించినదే. మీరు బుద్ధిహీనులుగా లేక తోకలాగా హీనంగా ఉన్నట్లుగా కనిపించవచ్చు కాని దేవుడు మిమ్మల్ని తలగా చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ప్రపంచంలోని ప్రజలందరు కూడబెట్టే ధనము, ఆస్తుల గురించి ఆలోచించండి, అవి ఎవరు పొందుకుంటారు అనే విషయాన్ని ఊహించండి. దేవుడు దుష్టులను ఈ భూమి మీదనుండి తొలగించినప్పుడు, నీతిమంతులు ఈ భూమిని స్వతంత్రించుకుంటారు. అనగా ఈ భూమి మీదనున్న ప్రతీది దేవుని ప్రజలకు చెందుతాయి. ఇతరుల మాటలు విని మనము చాలా అజ్ఞానంగా ఉంటున్నాము. వాక్యము చెప్తుంది, **మరియా భయపడకుము, నీవు దేవుని వలన కృప పొందితివి, నీవు గర్భము ధరిస్తావు.** ఇలా జరిగినట్లయితే, లేదా ఇలా జరగవచ్చు అని చెప్పడం లేదు కాని **నీవు గర్భం ధరిస్తావు** అని చెప్పబడింది. నీ ఆత్మలో, నీ మనస్సులో, నీ హృదయంలో వాక్యము అనే విత్తనాన్ని గర్భముగా ధరిస్తావు. మనము యేసుక్రీస్తును గురించి మాట్లాడుకుంటున్నాము అనే విషయాన్ని గమనించండి. లేఖనాన్ని పరిశీలిస్తే ఈ విధంగా చెప్పుచున్నది, అక్కడ చెప్పబడిన పరిశుద్ధ కార్యము ఇంకా యేసుక్రీస్తుగా మారలేదు. లేనివాటిని ఉన్నట్టుగా పిలిచేవాడు దేవుడు. ఇక్కడ యేమి జరిగింది అంటే, దూత నీవు గర్భము ధరిస్తావు అని చెప్పాడు. ఇక్కడ చెప్పబడిన మాట వీర్యముగా గర్భముగా ధరిం చబోతున్నావు. విశ్వాసం ద్వారా దూత ఆ మాటను మాట్లాడుచున్నాడు. పరిశుద్ధకార్యము అయినటువంటి ఆ మాటను ఎటువంటి సందేహము లేకుండా ఆమె గర్భము

ధరించబోతున్నది అనే విషయము ఆ దూతకు తెలుసు. ఇది పవిత్రమైన వస్తువు. యేసుక్రీస్తు పుట్టకమునుపు ఆయన ఒక పవిత్రమైన వస్తువు. లూకా 1:35 **దూత –పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.**

ఒక స్త్రీ తన భర్తతో సంబంధాన్ని కలిగియుండాలని అర్థం చేసుకుంటుంది. చాలా మంది ఈ దినాలలో వివాహాలు చేసుకుంటున్నారు కాని పిల్లలు ఉండడం లేదు. కేవలం రిలాక్స్ కొరకు మాత్రమే వివాహాలు చేసుకుంటున్నారు. చాలా మంది దేవుని ప్రజలు కూడా ఇదే విధంగా ఉంటున్నారు. దేవుని మాటను గర్భము ధరించే విషయంలో కఠినులుగా ఉండడం చేత, వారు ఏవిధంగా విశ్రాంతిలోనికి రావాలో తెలుసుకోలేక పోవుచున్నారు. దీనికి కారణం వారిలో ఉన్న కలవరము, అనుమానము, పంచేంద్రియాలను బట్టి జీవించడం. దేవుని మాటను బట్టి వారు జీవించలేకపోవుచున్నారు. దూత మరియతో నీవు గర్భము ధరిస్తావు అని చెప్పినప్పుడు మరియ నేను పురుషుని ఎరుగని దానినే. ఇది ఎలా సాధ్యం అని అనుమానాన్ని వ్యక్తం చేసింది. వెంటనే దూత–**పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును .** వాక్యమై యున్న దేవుని శక్తి నీ మనస్సును, నీ ఆత్మను కమ్ముకొనును. విత్తనమై యున్న దేవుని వాక్యము మాట్లాడబడినపుడు అది నీ హృదయమును తాకును. ఈ వాక్కు మరియ హృదయంలోనికి లోతుగా వెళ్లలేదు. దేవుని వాక్యము నీ హృదయంలో నాటుకున్నట్లయితే, నీవు సమాధానము కలిగి విశ్రాంతిగా ఉంటావు. అప్పుడు ద్విమనస్కుల వలె అనగా తన మార్గములన్నిటిలో అస్థిరుడుగా ఉండి ఊగిసలాడే వ్యక్తివిగా ఉండవు. ఆయన నీతో మాట్లాడినట్ల యితే, నీ స్వస్థత కొరకు అవసరమైన కార్యాన్ని ఆయన ముందుగానే చేసియున్నాడు. కాబట్టి ఆయన శక్తి నిన్ను కమ్ముకొనునట్లుగా ఆయన వాక్యాన్ని నీవు అనుమతించాలి.

దేవుడు నీతో యేమి మాట్లాడియున్నాడో దానిని నీవు కూడా మాట్లాడాలి. దేవుని నుండి నీవు యేమి పొందుకున్నావో అనగా యేమి విన్నావో దానిని నీవు నమ్మాలి. మరియ ఇదే చేసింది. లూకా 1:35 దూత–**పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.** ఆదిలో దేవుడు యేమి చేయాలని కోరుకున్నాడో దానిని ఆయన బయటకు మాట్లాడాడు. మానవుని జీవించే ఆత్మగా దేవుడు చేసాడు కావున అతడు మాట్లాడే సామర్థ్యము ఉంది, అలాగే మాట్లాడిన వాటిని అర్థం చేసుకోగల సామర్థ్యం కూడా ఉంది. పక్షులు, పశువులు ఆ విధంగా మాట్లాడలేవు. ఆదాము అవ్వలు దేవుని ఆజ్ఞను అతిక్రమించునట్లు చేయుటకు గాను సాతాను సర్పము రూపంలో అవ్వ దగ్గరకు వచ్చాడు. అదే విధంగా సర్పము నీ మనస్సులోనికి వచ్చి నీ మనస్సులో బుస కొడతాడు. చూడు, అనుభవించు అనే విషయాలను మీ దేవుడు చెప్పలేదు అని అవ్వతో చెప్పింది. సర్పము ఆ విధంగా ఎందుకు చేసింది? ఎందుకనగా మన సమస్యల మీద మనస్సు పెట్టేటట్లుగా చేయడమే దాని కోరికయై యున్నది. నీవు సాతాను మాట విన్నప్పుడు, గాలి బుడగను సూది పెట్టి గుచ్చినప్పుడు ఏ విధంగా అవుతుందో అదే విధంగా దేవుని వాక్యముతో ఏకీభవించకుండా తక్కువ స్థితికి దిగజారిపోతావు. వాక్యముతో గాక నీ చుట్టూ ఉన్న పరిస్థితులతో నీవు ఏకీభవించునట్లు చేయును. నీ చుట్టూ ఉన్న పరిస్థితులు నిజమైనవి కావు అని నేను చెప్పడం లేదు, అవి నిజంగా ఉన్నవే.

మన చుట్టూ ఉన్న పరిస్థితులతో ఏవిధంగా ఉండాలి, ఏ విధంగా మాట్లాడుట మొదలు పెట్టాలి?నీ పరిస్థితులను గురించి దేవుడు ఆయన వాక్యము ద్వారా నీతో మాట్లాడినప్పుడు, వాటిని ఆయనే చూసుకుంటాడు. ఎవరైనా వచ్చి, నీ సమస్యలను గురించి నీతో మాట్లాడి, నిన్ను అనుమానంలో అపనమ్మికలోనికి

లాగుతున్నప్పుడు ఆయన వాక్యాన్ని మాట్లాడటం ప్రారంభించు. మనము ఆయన మార్గాలను అర్థం చేసుకున్నప్పుడు, మన జీవితంలో గొప్ప ఫలితాలను చూస్తాము. దేవుని ప్రజలు శతాధిపతి వలె దేవుని గూర్చిన అవగాహన కలిగియుండాలి. శతాధిపతి ఇలా అన్నాడు, **ప్రభువా నా దాసుడు చావ సిద్ధమై యున్నాడు, నీవు మాట మాత్రము సెలవిమ్ము అన్నాడు. నేను కూడా అధికారమునకు లోబడినవాడను అని కూడా చెప్పాడు.** శతాధిపతి అధికారమును గూర్చి, ఆ అధికారమును ఏ విధంగా ఉపయోగించాలో కూడా అతనికి తెలుసు. క్రీస్తే వాక్యము అనియు, మరియు వాక్యము యొక్క శక్తిని శతాధిపతి బాగుగా అర్థం చేసుకున్నాడు. **యేసు ఆశ్చర్యపడి, ఇంత గొప్ప విశ్వాసమును ఇశ్రాయేలీయులలో ఎవ్వరిలోను నేను చూడలేదననెను.**

గర్భము ధరించిన స్త్రీ వలె దేవుడు ఒక ప్రక్రియను కలిగియున్నాడు. ఆమె ఏ పరిస్థితులలో గర్భము ధరించినదో నేను చెప్తాను. లూకా 1:37 **దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరదు.** దేవుడు నిన్ను తీసుకువెళ్లి కొన్ని అసాధ్యకరమైన పరిస్థితుల్లో ఉంచుతాడు. ఆయన ఎందుకు అలా చేస్తాడు? అలా చేయడం ద్వారా విశ్వాసంలో నడవడం నీకు బోధిస్తాడు.

లూకా 1:38 **అందుకు మరియ ఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమె యొద్దనుండి వెళ్ళెను.** దూత చెప్పిన మాటతో ఆమె కలవరపడింది, అనుమానించింది, చివరకు నీ మాట చొప్పున నాకు జరుగునుగాక అని చెప్పింది అనగా ఆ మాటమీద ఆమె విశ్వాసముంచినది. సహజంగా కొంతమంది గర్భముతో ఉన్నప్పుడు, వారి ఆరోగ్యపరమైన కారణాలను బట్టి బెడ్‌రెస్ట్ తీసుకోవలసి వస్తుంది. ఇదే విధముగా దేవుని మాటను మనం నమ్మినప్పుడు, విశ్రాంతిగా ఉండకపోయినట్లయితే, దానిని పోగొట్టుకుంటాము. దాని పర్యవసానము యేమిటో తెలుసా? తిరిగి ద్విమనస్కుడువుగా మారిపోతావు ఎందుకనగా ప్రభువు చెప్పాడు, ద్విమనస్కుడు సముద్ర తరంగమును పోలియుండును. అతడు ఒకరోజు విశ్వాసముంచుతాడు, ఆ తరువాత రోజు ఆ విశ్వాసాన్ని కోల్పోతాడు. నీవు ఆ స్థితిలో ఉన్నట్లయితే దేవుని నుండి దేనిని పొందుకోలేవు. ఎందుకనగా దేవుని వాక్యాన్ని నీవు త్రోసివేసావు గనుక. యాకోబు 1:6 **అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్ర తరంగమును పోలియుండును. 1:7,8 అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన నడవడి అంతటియందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచరాదు.** అబ్రాహామును గురించిన ఉదాహరణ చూడండి. దేవుడు అబ్రాహాముతో మాట్లాడి, నీకు ఒక కుమారుడు కలుగుతాడు అని చెప్పాడు. శారా అలా ఎక్కడ జరుగుతుందిలే అని నవ్వింది, మన జీవితాలలో కూడా ఇలానే జరుగుతుంది.

మరియ దూత చెప్పిన మాటను అంగీకరించిన తరువాత నీ మాట చొప్పున నాకు జరుగును గాక అని చెప్పింది. ప్రజలందరు ఆమెను చూచి నవ్వుతారు అనే విషయం ఆమెకు తెలుసు, నీవు యోసేపుతో శయనించావు అని అందరూ అంటారు అని కూడా తెలుసు, అయినాసరే ఆమె దేవుని మాటను నమ్మి, వాటన్నిటిని భరించడానికి నిర్ణయించుకుంది. అదే విధంగా దేవుడు నిన్ను కొన్ని క్లిష్ట పరిస్థితులలో ఉంచినప్పుడు, దేవుడు నీతో యేమి చెప్పియున్నాడో దానిని వారికి చెప్పినప్పుడు వారు నిన్ను చూచి నవ్వుతారు. అవిశ్వాసుల నుండి నీవు దూరంగా వెళ్లవలసి ఉంది. యేసుక్రీస్తు తన స్వంత ఊరికి వెళ్ళినప్పుడు ఏ అద్భుతాన్ని చేయలేక పోయాడు ఎందుకనగా వారు నమ్మలేదు గనుక.

మరియు గర్భములో ఒక పరిశుద్ధమైన వస్తువు ఉంది, కాని అది ఇంకా రూపముగా యేర్పడలేదు. అది రూపము ధరించుకొనే ప్రక్రియలో 9 నెలలు పడుతుంది. దేవుడు నీతో ఒక మాట చెప్పినప్పుడు, నీవు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది, అయితే దేవుడు నీతో చెప్పిన మాట మాత్రము సత్యము అనే విషయాన్ని నీవు తెలుసుకోవాలి. దానికి ఓర్పు చాలా అవసరమై ఉంది, అది ఒక తాళపు చెవిలాంటిది. ప్రజలు ప్రతీది ఇప్పడే , ఇప్పుడే , ఇప్పుడే కావాలి అని కోరుకుంటారు. ఆయన మన జీవితంలో యేమి చేయాలని కోరుచున్నాడో దానిని చేయడానికి మనము అనుమతించాలి. రెండు సంవత్సరాల తరువాత జరుగవచ్చు, లేదా తరువాత రోజే జరుగవచ్చు లేదా ఆయన ఆ పనిని నిలిపివేయడం వలన అసలు జరుగక పోవచ్చు. దేవుడు ఆ విధంగా పనులు జరిగిస్తాడు.

ఓర్పు, నమ్మకము అనేవి చాలా అవసరం. నీకు ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను బట్టి నీ నమ్మకాన్ని నీవు కోల్పోయినప్పుడు దానిని తిరిగి ఎలా పొందుకోగలవు? ఆయనతో సహవాసం ద్వారా మరియు ఆయన నీ జీవితంలో గతంలో చేసిన మేలులను జ్ఞాపకం చేసుకోవడం ద్వారా తిరిగి నీ నమ్మకాన్ని పొందుకోగలవు. ఆయన నీతో చెప్పిన మాటను జ్ఞాపకం చేసుకోవాలి, అది ఉనికిలోనికి వచ్చునట్లుగా నీవు దానిని మాట్లాడాలి. అలా చేయడం ద్వారా నీవు ఒక వస్తువును సృష్టిస్తున్నావు. ఇక్కడ మరియ గర్భములో ఉన్నది ఒక పరిశుద్ధ వస్తువు. అది యేసుగా రూపము ధరించుకొని పశువుల తొట్టెలో బాలుడుగా జన్మించాడు. ఎలీషా దైవ సంబంధమైన అవగాహన కలిగినవాడు. సిరియా రాజు ఇశ్రాయేలీయుల మీదికి దండెత్తి రావడం అతనికి తెలుసు. అతడు దేవుని మాటను వారికి తెలియచేసాడు ( 2 రాజులు 6:8-12) ఇక్కడ ఎలీషా దేవునితో సంభాషణ కలిగినటువంటివాడు. ఈ సంభాషణలో దేవుడు ఆయన మాటలను తెలియచేస్తూ, ఆయన ప్రణాళికను ఎలీషాకు చూపిస్తున్నాడు. ఇశ్రాయేలు రాజు దైవజనుడైన ఎలీషా తనకు తెలిపి హెచ్చరిక చేసిన స్థలమునకు పంపి సంగతి తెలుసుకొని తనవారిని రక్షించుకొనెను. రెండు మూడు సార్లు అలా జరిగిన తరువాత మన సంగతులన్నీ తెలుసుకొనే గూఢచారి ఎవరున్నారు? మన ప్రణాళికలన్నీ తీసుకువెళ్ళి ఇశ్రాయేలీయులకు ఎవరు చెప్తున్నారు? ఎవరు ఇదంతా చేస్తున్నారు? ఎవరీ రాజద్రోహి? అని సిరియా రాజు కంగారుపడుతున్నాడు. అంతట అతని సేవకులలో ఒకడు వచ్చి రాజవైన నా యేలినవాడా, ఎవరునూ లేరు గాని, దేవుని చేత అభిషేకించబడిన ఒక వ్యక్తి వారికి ఉన్నాడు. మానవుని హృదయంలో ఉన్న రహస్యాలను బయలుపరచ డానికి దేవుని చేత అభిషేకించబడిన ప్రజలు ఉన్నారు. వారి ప్రణాళికలను, వారి మాటలను, వారి కోపమును మాన్పుటకు.

శత్రువు ఎంత బుద్ధిహీనుడో నీకు తెలుసు. చీకటి రాజ్యము యొక్క అధిపతి అంత తెలివైన వాడేమీ కాదు, అతడు ఎప్పుడూ కూడా దేవుని చేతులలో ఆడించబడుతున్నాడు. సిరియనులు దైవ జనుడైన ఎలీషాను రప్పించుటకు, అతడు వారి పక్షముగా ఉండుటకు, తద్వారా ఇశ్రాయేలీయుల మీద విజయము పొందుటకు ప్రణాళికను వేసుకున్నారు. దాని కొరకు వారేమి చేశారు? వారి మొత్తం సైన్యాన్ని ఒక్క మనిషి కొరకు పంపించారు. దేవుడు మన పక్షమున ఉండగా మనకు విరోధి యెవడు? నీవు దేవుని చిత్తాన్ని నెరవేరుస్తున్నప్పుడు నీకు ఎవరు విరోధిగా ఉండగలరు? వారు ఎవరైనప్పటికి, వారు యేమి చేస్తున్నప్పటికి, వారు యే విధంగా నీ మీదికి వస్తున్నప్పటికి పరవాలేదు. ఎందుకనగా దేవుడు నీ పక్షముగా ఉన్నాడు. దేవుని ప్రేమనుండి నిన్ను ఎవ్వరూ వేరుచేయలేరు. నీ స్వచిత్తము తప్ప మరి యేదియు కూడా దేవుని ప్రేమనుండి నిన్ను యెడబాపనేరదు.

దీనిలో ఆసక్తికరమైన భాగము యేమనగా ఆ దైవజనుని సేవకుడు భయపడి పరుగెత్తుకుని వచ్చాడు. చాలా మంది వారి జీవితంలో వారికి ఎదురయ్యే పరిస్థితులను బట్టి భయము

చెందేవారిని నీవు చూడవచ్చు. వారిలో ఉన్న భయము, అవిశ్వాసము, అనుమానము మొదలగు వాటితో నీవు కూడా నింపబడవచ్చు. దేవునికి వ్యతిరేకమైన ఆలోచనలతో నీవు నింపబడవచ్చు. ఇక్కడ ఎలీషా తన సేవకుడు భయపడినట్లుగా భయపడలేదు. తన సేవకుని కనులు తెరవమని దేవునికి ప్రార్ధన చేశాడు. అతడు యేమి చేశాడు? ఆత్మీయ కనులు తెరవబడాలని ప్రార్ధించాడు. దైవసంబంధమైన అవగాహనలోనికి తన మనస్సు వచ్చునట్లుగా ప్రార్ధించాడు.

ఇప్పుడు రెండు రకాల ప్రపంచములను గురించి మీరు అర్ధం చేసుకోవాలని నేను కోరుచున్నాను. మనకు కనిపించే ఈ పద్ధతులు, చట్టాలు, మార్గాలు కలిగిన ప్రపంచం. రెండవది అదృశ్య ప్రపంచం, అది దేవుని రాజ్యం. ఈ దేవుని రాజ్యంలో ఆత్మసంబంధమైన శాసనాలు, దేవుని మార్గాలు ఉంటాయి. ***దేవుని రాజ్యము మీలోనే ఉంది అని ప్రభువు అంటున్నాడు.*** మీరు ఆత్మ సంబంధమైన వ్యక్తులు అనే విషయాన్ని మీరు అర్ధం చేసుకోవాలని ఆయన కోరుచున్నాడు. అనగా ఆత్మ సంబంధంగా తిరిగి జన్మించాలి మరియు ఈ రెండు రకాల ప్రపంచాలలో మీరు ఉండకూడదు. ఆయన ఆత్మచేత నడిపించబడాలి, ఆయన రాజ్యం కొరకు మీరు వేరుచేయబడాలి. చూచిన దానిని బట్టి , విన్నదానిని బట్టి ఈ లోకం జీవిస్తుంది. నీవు ఎవరిని గురించైనా ఏదైనా విన్నప్పుడు, నీవు దేవుని యొద్దకు వెళ్లి, ఆ వ్యక్తి అలా ఎందుకు చేశాడో నాకు చూపించు ప్రభువా అని అడగాలి. ఆవిధంగా చేసినట్లయితే అవతల వ్యక్తిని నీవు దేవుని నేత్రాలతో చూడగలవు.

ప్రతి పరిస్థితిలోను దేవుడు వారిని ఏ విధానంలో చూస్తాడో, అదే విధానంలో మనము కూడా వారిని చూడవలసిన అవసరత ఉంది అని నేర్చుకోవాలి. కొన్ని రకాల మాటలు మన నోటనుండి వచ్చినప్పుడు, ఉదాహరణకు నా దగ్గర డబ్బు లేదు అని చెప్తూ ఉన్నట్లయితే, నీకు ఎప్పుడూ డబ్బు లేకుండానే పోతుంది. యేసు మరియు దేవుడు మాట్లాడినప్పుడు అది జరిగింది. నీవు ఏమి విత్తుతావో దానినే కోస్తావు గనుక నీవు తక్కువ చేసి మాట్లాడిన మాటనే తిరిగి పొందుకుంటావు. నీ శత్రువును దీవించు అని ప్రభువు చెప్పిన మాటకు ఆశ్చర్యపడనక్కరలేదు. వారిని దీవించినట్లయితే, ఆ దీవెననే నీవు పొందుకుంటావు.

మీతో ఒక సేవకుని గురించిన సత్యాన్ని పంచుకోనివ్వండి. ఆ సేవకుడు ఒక విషయాన్ని స్థిరపరచుకోవడం కోసం ఒక వ్యాపారి వద్దకు వెళ్లాడు. ఆ వ్యాపారి మాట్లాడుతున్న మాటలన్నింటిలోను ఇతరులను శపించడం జరుగుతుంది. అతని మాటలలో మార్పు వస్తుందేమో అని ఆ సేవకుడు ఎదురు చూశాడు కాని అతడు అదే రీతిలో మాట్లాడుచూ ఉండడాన్ని బట్టి అతడు తన వ్యాపారాన్ని పోగొట్టుకుంటాడు అని దేవుడు చూపించడం మొదలుపెట్టాడు. అతడు ఆ విధంగానే వ్యాపారంలో నష్టపోయాడు. ఆ విధంగా జరగడానికి కారణం యేమిటి అనగా అతడు మాట్లాడిన ప్రతి నాశనపు మాట రూపమును ధరించుకొని, తిరిగి తనయొద్దకే చేరినవి. ఈ విషయాన్ని మనము చాలా గట్టిగా పరిశీలించుకోవలసి ఉంది. కాబట్టి మన మాటలు చాలా ప్రాముఖ్యమైనవి.

ఎలీషా తన సేవకుని ఆత్మీయ కనులు తెరవమని దేవునికి ప్రార్ధన చేశాడు. తన చుట్టూ శత్రు సైన్యము కంటె దేవదూతల సైన్యము ఎంత గొప్ప సైన్యముగా ఉన్నదో తన సేవకుడు చూచులాగున తన కనులు తెరవమని దేవునికి ప్రార్ధన చేశాడు. యేసుక్రీస్తు ఈ సైన్యమునంతటిని పిలువగలడు కాని ఆయన అలా చేయలేదు. విత్తనము భూమిలో పడి అది చస్తేనే గాని యేలాగు ఫలింపదో అలాగే ఆయన వాక్యమై యున్న దేవుడు, ఆ వాక్యమై యున్న యేసుక్రీస్తు పోలికలో, ఆయన స్వరూపంలో ప్రత్యుత్పత్తి జరగాలంటే అనగా ఆయన పోలికలో మనుష్యులు ఉత్పత్తి చేయబడాలంటే ఆయన ఈ భూమి మీద మరణించాలి.

పౌలు కూడా ఇదే విషయాన్ని అర్ధం చేసుకున్నాడు. అతడు వ్రాసిన

గొప్ప గొప్ప విషయాలన్ని కూడా అతడు జైలులో ఉన్నప్పుడే వ్రాశాడు. ఎలీషా యొక్క సేవకుని కనులు తెరవబడినప్పుడు ఎలీషా చూచినట్లుగానే అతడు దేవుని సైన్యాన్ని చూడగలుగుతున్నాడు. ఎలీషా దేవుని నుండి సందేశాన్ని విని, వారికి అంధత్వము కలుగచేయమని ప్రార్థించాడు. వెంటనే వారు గ్రుడ్డివారై ఎలీషాను గుర్తుపట్టలేక పోయిరి. ఎందుకు అలా జరిగినది అనగా ఎలీషా అక్కడ మాట్లాడిన మాట రూపమును ధరించుకొని వారికి అంధత్వము కలుగుటకు కారణమైనది. ఎప్పుడు అది ఉనికిలోనికి రావలో, ఎప్పుడు అది రూపమును ధరించుకోవాలో అనే విషయము దేవునికి తెలుసు. అయినను, నీ సమయమంతటిలోను నీవు నమ్మికను కలిగి యుండాలని ఆయన కోరుచున్నాడు. నీ జీవితంలో నీకు అవసరమైన వాటి విషయాలలో ఫలితాలను చూడాలంటే, నీకు ఎదురయ్యే పరిస్థితులను బట్టి నిరుత్సాహ పడవద్దు. చూడండి, మీరు ఉన్న స్థితికి నేను ఇంకా చేరుకోలేదు. కొన్ని సార్లు నా నుండి వచ్చిన విషయాలను నేను విన్నప్పుడు నేను ఎందుకు ఇలా చేసాను దేవా అని ఆయనతో చెప్తాను, ఎందుకంటె వాటిలో జీవము లేదు.

నేను రెండు విషయాలు చూసాను, నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలెను అనునది, దానితో పాటు నీవు మాట్లాడే మాటలు అదృశ్యమైపోయేవిగా కాక, అవి వస్తువులుగా రూపము ధరించుకొనును అనునది.

దేవుని రాజ్యమును గురించి, ఆయన రాజ్యములో ఆయన యేమి చెప్పుచున్నాడు అనే విషయాలను తరువాత మీకు చూపిస్తాను. మీకు సహాయం చేసి మిమ్ములను ప్రోత్సాహపరచాలను కుంటున్నాను. మీరు దేవుని మాటకు అనుకూలముగా మాట్లాడినప్పుడు వచ్చే ఫలితాలను, వ్యతిరేకముగా మాట్లాడడం ఏవిధంగా మానవలెనో మీకు తెలియచేస్తాను. ఒకరితో ఒకరు వ్యతిరేకముగా మాట్లాడుట మానండి. మీ నోరును ఏ విధంగా అదుపులో పెట్టుకోవాలో ఈ రోజే దేవుని అడగండి. ఇది అందరికి అవసరమై ఉంది.

దావీదు చేసిన ప్రార్థన నేను జ్ఞాపకం చేయాలనుకుంటున్నాను. **దేవా నా నోటి మాటలను, నా హృదయ ధ్యానమును నీకు అంగీకారములగును గాక.** దేవుని సత్యాన్ని తప్ప మరి దేనిని దావీదు అంగీకరించుట లేదు. దావీదు మాటల యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకున్నాడు కాబట్టి దేవా నాకు **సహాయంచెయ్యి** అని దేవునికి మొఱ్ఱపెట్టు కుంటున్నాడు. దేవా నేను చాలా దు:ఖిస్తున్నాను, నన్ను క్షమించు అని అడిగినప్పుడు ఆయన యేమి చేస్తాడో ఊహించు. ఆయన క్షమాపణ అనే సముద్రములోనికి నీ పాపములన్నిటిని త్రోసివేసి నీ పాపములన్నిటిని మరచిపోతాడు. మాటలు వస్తువులు అనే విషయాన్ని గుర్తుంచుకోండి.

ఇంకా కొనసాగించబడును

. . . . . .